అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 24 మే 2025 పేజీలు : 04

ఆర్డిటిపై కేంద్రంలో కదలిక

- కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ కింద దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం ఆదేశం
- మళ్లీ కొత్తగా విదేశీ నిధుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్డిటి
- రంగంలోకి దిగిన మంత్రి నారాలోకేష్
- కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎంపిల బృందం భేటి

మంత్రి నారాలోకేష్, ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్‌ఏ) కింద విదేశీ నిధులు వచ్చేందుకు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్య అధికారులు ఆదేశించడం, ఆమేరకు ఆర్డిటి తాజాగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టిడిపి రాష్ట్ర యువనేత, మంత్రి నారాలోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో ఆర్డిటిపై కేంద్ర స్థాయిలో కదలిక వచ్చినట్లు సమాచారం. తాజాపరిణామాలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆర్డిటి వర్గాలు భావిస్తున్నాయి. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆగిపోయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్పందించి రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఎంపిల బృందానికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అందులో భాగంగారాష్ట్రంలో ముఖ్యహోదాల్లో ఉన్నఎంపిల బృందం మంత్రి నారాలోకేష్ చొరవ మేరకు ఢిల్లీకి వెళ్లి ఎఫ్‌సిఆర్‌ఏ ఉన్నతాధికారులతో సమావేశమై ఆర్డిటి చేస్తున్న ఎన్నో ఏళ్లుగా చేస్తున్న సేవ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సందేహాలను నివృత్తి చేసినట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా ఢిల్లీలోని ఎఫ్‌సిఆర్‌ఏ ఉన్నతాధికారులు కూలంకుశంగా చర్చించిన తర్వాత పాత యాక్టును కొనసాగించడం వీలుకాదని, కొత్తగాదరఖాస్తు చేసుకోవాలని ఎంపిల బృందానికి చెప్పడంతో ఆర్డిటి తగు రీతిలో స్పందించినట్లు సమాచారం. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ నేతృత్వంలో సంబంధిత ఆర్డిటి డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సమావేశమై ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు వచ్చే విధంగా సంబంధిత నిబంధనల ప్రకారం తాజాగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వ పరిశీలనలోఉన్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు వచ్చేందుకు కొత్త దరఖాస్తుకు అనుమతించేందుకు రాష్ట్రంలోని చంద్రబాబు సర్కార్ గట్టిప్రయత్నం చేయడం, ఈ విషయంలో మంత్రి నారాలోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనించదగ్గ విషయం. ఈనేపథ్యంలో మంత్రినారాలోకేష్ నేతృత్వంలో ఎంపిల బృందం ఢిల్లీలో సంబంధిత ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి త్వరగా ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటికి వచ్చే టట్లు అనుమతి ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డిటిసేవలు అందిస్తోంది. ఆంధ్రతోపాటు, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఆర్డిటి సేవలందిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాల్లో ఎన్నో గ్రామాల్లో విద్య, వైద్య, ఇతర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. గత ఏడాది నుంచి ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు ఆగిపోతూ వస్తున్నాయి. ఈ ఏడాది పూర్తిగా నిలుపుదల చేశారు. ఈ పరిస్థి తుల్లో ప్రజలకు సేవలు అందించడంలో కీలకంగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్డిటి సంస్థ చిక్కుల్లో పడింది. ఆర్డిటి సంస్థ ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత చదువులను చదివించే విద్య పథకాన్ని నిధుల లేమితో నిలుపుదల చేసింది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం లాంటి ఎన్నో ఆసుపత్రుల్లో గణనీయమైన సేవలను ఆర్డిటి నిర్వహిస్తోంది. ఆసుప్రతుల్లో కూడా సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు ఆగిపోవడంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక మాంఛో ఫెర్రర్ నేతృత్వంలోని ఆర్డిటి సంస్థ ఆందోళనకు గురవుతోంది. 55 ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్డిటి సగటున ఏడాదికి 350 కోట్ల నుంచి దాదాపు 500 కోట్ల వరకు బడ్జెట్ ఉంటూ వచ్చింది. ఆర్డిటి వ్యవస్థాపకులు దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నేఫెర్రర్ నేతృత్వంలో దశాబ్దాల కాలం కృషి చేసినఫలితంగా ఆర్డిటిసంస్థ ఒకపెద్దసంస్థగా మారిపో యింది. ఆర్డిటిఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, వై.మల్లారెడ్డి లాంటి ఎందరో డైరెక్టర్లు ఆర్డిటి సిబ్బంది చేసిన కృషి ఫలితంగా ఆర్డిటికి మంచి పేరు వచ్చింది. దేశంలో టాప్ 10 ఎన్జీఓలలో ఆర్డిటి ఒక సంస్థగా నిలిచింది. అయితే విదేశీ నిధులు ఎఫ్‌సిఆర్‌ఏ కింద ఆగిపోవడంతో ప్రతి యేటా 8.5 లక్షల మందికి వస్తరించే దాదాపు 300 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం కనిపిస్తోంది. అందులో పని చేసే 3వేల మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారే అవకాశం కనిపిస్తోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం ఆసుపత్రుల్లో ఎంతో మంది ఔట్ పేషంట్లు వస్తున్నారు. కోవిడ్ సమయంలో బత్తలపల్లిలో 300 పడకల ఆసుపత్రి చేసిన సేవలు అపారం. ఆర్డిటి 264 మంది విద్యార్థులతో 3 ఇన్‌క్లూజివ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 466 మంది విద్యార్థులతో రెండు ఇన్‌క్లూజివ్ ఉన్నత పాఠశాలలు నిర్వహిస్తోంది. ఈవిధంగా విద్య, వైద్య, గృహ నిర్మాణం, వికలాంగులకు సేవలు, రైతులు, రైతు కూలీలకు సహాయం వివిధ రూపాల్లో ఆర్డిటి సంస్థ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ప్రస్తుతం ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ నేతృత్వంలో ఆర్డిటి సంస్థ మిగతా 3 లో...

పోలవరంపై సిఎం చంద్రబాబుకు కొల్లి నాగేశ్వర్‌రావు అధ్యయన కేంద్రం లేఖ

- గొల్లపల్లి, సోమసిల జలాశయాలను అనుసంధానం చేయాలని వినతి - గొల్లపల్లి, బనకచర్ల కాంప్లెక్స్‌కు పథకాన్ని విరమించుకోవాలని వినతి



టి.లక్ష్మినారాయణ (ఫైల్‌ఫోటో)

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కొల్లి నాగేశ్వరరావు అధ్యాయన కేంద్రం శుక్రవారం రోజు ఒక లేఖను రాసింది. ఆ లేఖలో గోదావరి-కృష్ణ-పెన్నా అనుసంధాన పథకం ఎంతో అవసరమని ఈ పథకాన్ని గొల్లపల్లి (నూతనంగా నిర్మించబోయే)- సోమశిల జలాశయాలను అనుసం ధానం చేస్తూ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొల్లినాగేశ్వరరావు అధ్యయన కేంద్రంకోరింది. అదే సమయంలో గొల్లపల్లి నుంచి బనకచర్ల కాంప్లెక్స్‌కు గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని కూడా సీఎంకు రాసిన లేఖలో కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం కోరింది. కొల్లినాగేశ్వరరావు అధ్యయన కేంద్రంతరపున సమన్వయ కర్త డి.లక్ష్మినారాయణ శుక్రవారంరోజుసీఎం చంద్ర బాబు నాయుడుకు లేఖరాశారు. ఆ లేఖలోని ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.. మే 21వ తేదిన విజయవాడలో నా అధ్యక్షతన కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నదుల అనుసంధానం, ఆవశ్యకత-ప్రతిపాదనలు సానుకూల ప్రతి కూల అంశాలు అనే అంశంపై మేధోమధనం సదస్సును నిర్వహించాము. ఈ సభకు జల వనరుల శాఖకు చెందిన విశ్రాంత ఇంజినీర్లు, రైతు సంఘాల ప్రముఖనేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. సభలో తీసుకున్న తీర్మాణం మేరకు గొల్లపల్లి-సోమశిల జలాశయాలను అనుసంధానం చేస్తూ పోలవరం పథకాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో భాగంగా పోలవరం నుంచి ఒక ప్రత్యేక వరదకాలువద్వారా గోదావరివరద జలాలను గరిష్టంగా తరలించి కృష్ణ నదిని, నాగార్జున సాగర్ కుడి కాలువను ఆక్విడెట్ ద్వారా దాటించి గొల్లపల్లి జలాశయానికిచేర్చి నీటిని వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. తద్వారా ఆదా అయ్యే కృష్ణ జలాలను శ్రీశైలం జలాశయం నుంచి 44 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించిన పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్‌నుంచి గరిష్ట సామర్థ్యంతో నీటిని తరలించాలని, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ ద్వారా పెనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు చేర్చి తెలుగు గంగ, గాలేరి నగరి ప్రాజెక్టులకు గ్రావిటీ మీద అందజేయాలని మేధోమధనం సభ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అదే సమయంలో గొల్లపల్లి నుంచి బనకచర్ల కాంప్లెక్స్‌కు గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసింది. కృష్ణ జలాల ఆధారంగా నిర్మించి వినియోగంలో ఉన్న శ్రీశైలం కుడి బ్రాంచ్ కాలువకు 19 టీఎంసీల నికర జలాల కేటాయింపు ఉంది. తెలుగు గంగకు కృష్ణ జలాల వివాద ట్రిబ్యూనల్-2 తీర్పు మేరకు 25 టీఎంసీలు కేటాయించారు. గాలేరు-నగరి సుజల స్రవంతి మిగులు జలాల ఆధారంగా నిర్మాణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పున:వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం దానికి చట్టబద్ధత వచ్చింది. కాబట్టి కృష్ణ నది జలాలను విధిగా సర్దుబాటు చేయాలని బ్రజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ విచారణ చేస్తోంది. కృష్ణ జలాల వివాధ ట్రిబ్యూనల్ టూ ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తోంది. ఈ నేపథ్యంలో గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలించి రాయలసీమ ప్రాజెక్టులకు అందిస్తామన్న ప్రతిపాదన కృష్ణ జలాల హక్కులకు తీవ్ర ప్రమాదం తెచ్చి పెడుతుందని కొల్లి నాగేశ్వరరావు అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన మేధోమధనం సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విధంగా వివిధ ప్రతిపాదనలను తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేఖ రాయడం గమనించ దగ్గ విషయం.

జిల్లా మహానాడుకు సర్వం సిద్ధం

పుట్టపర్తి టౌన్ మే 23 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శనివారం నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం ఏఐపిసి ప్రాంగణంలో నిర్వహిస్తున్న మహానాడు ఏర్పాట్లను ఉదయంనుండి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పర్యవేక్షించారు. మహానాడు కార్యక్రమాన్ని తొలిసారిగా సత్యసాయి జిల్లా కేంద్రంలో నిర్వహించబోతుండడంతో స్వయంగా మాజీ మంత్రి పల్లె ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలను అందిస్తూ ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు పనులను పర్యవేక్షించారు. సాయంత్రం రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మరియు చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ మాజీ మంత్రి పల్లెతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మహానాడు కార్యక్రమానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులతోపాటు టిడిపి శ్రేణులు భారీగా తరలివచ్చే అవకాశంఉన్నందునవారికి త్రాగునీరు, భోజన సదుపాయంలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని మాజీ మంత్రి పల్లె సూచించారు. నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుంచి టిడిపి నాయకులు పాల్గొనేలా చూడాలని కన్వీనర్లను కోరారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప, కార్యదర్శి సామకోటి ఆదినారాయణ కూడా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లా మహానాడు కార్యక్రమంలో టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు, విజయకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పిసీ గంగన్న, టిడిపి యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సవితమ్మ మాజీ మంత్రి పల్లె

ఈసారైనా హాస్టల్స్‌లో అడ్మిషన్లు పెరిగేనా?

- 32 హాస్టల్స్‌లో వంద శాతం పూర్తి కాని అడ్మిషన్లు - ప్రస్తుతం కోట్లాది రుపాయిలతో హాస్టల్స్‌లో కొనసాగుతున్న పనులు
- మే ఆఖరి లోపు పనులు పూర్తి అయ్యే అవకాశం - రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధికారులు అడ్మిషన్లు పెంపుపై దృష్టి సారించేనా?

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

ప్రతి ప్రభుత్వ హాస్టల్‌కు వంద అడ్మిషన్లకు అనుమతి వుంది. కానీ అడ్మిషన్ల సంఖ్యను వంద శాతానికి పెంచడానికి అవకాశాలు చాలా ఉన్నప్పటికీ...కొందరు వార్డెన్లు నిర్లక్ష్యం చేయడం వలన సగం అడ్మిషన్లు కూడా భర్తీ కాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. అనంతపురం జిల్లాలో గడిచిన 2024-25 విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని పామిడి ఎస్సీ హాస్టల్‌లో 11 అడ్మిషన్లు, గుత్తి కాలేజ్ బాయ్స్‌లో 18, తాడిపత్రిలో 26, శింగనమలలో 40, చుక్కలూరులో 42, దిమ్మగుడిలో 43, ఉరవకొండ గర్ల్స్‌లో 47, కూడేరులో 48, తాడిపత్రి కాలేజ్ బాయ్స్‌లో 54, రాయదుర్గం బాయ్స్‌లో 54, ఉరవకొండ కాలేజ్ బాయ్స్‌లో 57, నార్పలలో 62, తాడిపత్రి కాలేజ్ బాయ్స్‌లో 63, సోమలాపురంలో 64, కొనకొండ్లలో 68, చాబాలలో 68, గడేకల్లులో 68, ఉరవకొండ బాయ్స్‌లో 68, రాయదుర్గం గర్ల్స్‌లో 69, గుత్తి బాయ్స్ నెం1లో 71, అనంతపురం బాయ్స్ నెం:2లో 73 మాత్రమే అడ్మిషన్లు ఉన్నాయి. అలాగే బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని కూడేరు బీసీ హాస్టల్‌లో 44 అడ్మిషన్లు, ఉరవకొండ కాలేజ్ బాయ్స్‌లో 45, బెళుగుప్పలో 52, తాడిపత్రి కాలేజ్ గర్ ్సలో 55, కుందుర్పి 68, అమిద్యాలలో 71, గుత్తిలో 79, గుంతకల్లు డిఎన్‌టి బాయ్స్‌లో 70 మాత్రమే అడ్మిషన్లు ఉన్నాయి. అలాగే గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అనంతపురం రుద్రంపేటలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో 40 అడ్మిషన్లు, చియ్యేడులో 52, మిగతా 3 లో...

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందచేసి పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 21 యూనిట్లకుగాను 62,86,041 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్‌లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలన్నారు.

పీఎంఇజిపి పథకం ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. బనానా ఫైబర్‌తో బ్యాగులు, టోపీలు తయారు చేయొచ్చని, ఇందుకు సంబంధించి ఎస్సెఫ్టి మెంబర్లకు, రైతులకు పీఎంఇజిపిలో రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హరిట్ అమృత్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసయాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణారెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఈ శేషాద్రిశేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్‌డిఎం నరేష్‌రెడ్డి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సోనీ, డ్రగ్స్ ఏడి రమేష్ ండ్డి, డిటిడబ్ల్యూఒ రామాంజనేయులు, డిఎస్‌డిఒ ప్రతాప్‌రెడ్డి, డిఎండబ్ల్యుఒ రామసుబ్బారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రహ్మణ్యం, ఎస్‌సి కార్పోరేషన్ ఇడి సారయ్య, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపికెవి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, ఏపిఎస్‌ఎఫ్సి బిఎం మహేష్, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్నవెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 23-05-2025 PM 10:41 Page 1

మినీ మహానాడుని జయప్రదం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్.

హిందూపురం టౌన్ మే 23 ప్రభాతవార్త

నేడు సత్యసాయి జిల్లా స్థాయి మినీ మహానాడు కార్యక్రమం పుట్టపర్తి జిల్లాకేంద్రంలో జరగనుందని ఈకార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అందరూవిచ్చేసి విజయవంతంచేయాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా మినీ మహానాడులో అభినందన తీర్మాణ ప్రతిపాదనలు ఉంటాయని, అదేవిధంగా జిల్లాకు సంబంధించి ముఖ్యమైన ప్రతిపాదనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు ఈనెల 27 28,29తేదీలలో కడపలో జరగబోవు రాష్ట్రస్థాయి మహానాడు కార్యక్రమానికి గ్రామాలు మరియు వార్డుల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి, కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మురళి నాయక్ కోసం శాంతి హోమం

రూ. 10 వేలు అందించిన డిసి రఘు

హిందూపురం మే 23 ప్రభాతవార్త

మురళి నాయక్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఆపరేషన్ సింధూర్‌లో సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడంపై శుక్రవారం ఆయన ఆత్మ శాంతి కోసం, తల్లిదండ్రులకు మనోధార్యాన్ని కలిగించే విధంగా వైదిక యోగ సేవా సమాజ్ బృందం ఆధ్వర్యంలో శాంతి మహా యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞం ద్వారా మురళి నాయక్ ఆత్మ శాంతించడం, ఆయన తల్లిదండ్రులకు మనోధార్యాన్ని భగవంతుడు కల్పిస్తాడని నిర్వాహకులు అన్నారు. అనంతరం ముద్దిరెడ్డిపల్లికి చెందిన ప్రముఖ పట్టు చీరల వ్యాపారి డిసి రఘునాథ్ రూ. 10 వేలను మురళి నాయక్ తల్లిదండ్రులకు అందజేశారు.

ఘనంగా తిరంగా యాత్ర

బ్రహ్మసముద్రం మే 23 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం కేంద్రం నందు భారత స్వాతంత్ర్యం కొరకు మద్దతుగా "తిరంగా యాత్ర" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బీజేపీ కొన గొండ్ల రాజేష్ తహసీల్దార్ అర్ సుమతి ఎంపిడిఓ నంద కిషోర్ వైద్యాధికారి డాక్టర్ రాజేశ్ కుమార్ యం శాంతకుమార్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ మోర్చా బీజేపీ,అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీదేవరాజు,సీనియర్ నాయకులు చక్కా సుబ్రమణ్యం,బీజేపీ కో కన్వీనర్, ఆంజినేయులు, ఆదినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి, గుడిసెపాతన్న మండలఅధ్యక్షులు బీజేపీబ్రహ్మసముద్రం, మీసేవ ఏసేపు ,పశుసంవర్ధక శాఖ అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, అధికారులు ఉపాధ్యాయులు ఎంఆర్పీఎస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

పిల్లలపల్లి ఫారెస్ట్ నందు పనుల నిమిత్తం తనిఖీ నిర్వహించిన అధికారులు

బ్రహ్మ సముద్రం మే 23 ప్రభాతవార్త

పనుల కొరకు స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పిల్లల పల్లి ఫారెస్ట్ నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పతకం కింద నీటి కన్సర్వేషన్ పనుల ప్రతిపాదనలు కొరకు డియఫ్ఓ, ఎంపిడిఓ నందకిషోర్. ఎపీఓ రవిచంద్రరాజు పరిశీలించడం జరిగింది.

యోగా డే విజయవంతానికి సిబ్బంది కృషి చేయాలి

- మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా

కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మే 23 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగా డేను విజయవంతం చేసేందుకు సిబ్బంది కృషిచేయాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా సూచించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో వున్న ప్రతి ఒక్కరికి రిజిస్ట్రేషన్ చేయించి వారిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడిఒ ప్రభాకర్

గుత్తి, మే 23 ప్రభాతవార్త

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ

మండలంలోని కరిడికొండ, కె.ఊబిచెర్ల గ్రామ సచివాలయాలను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని కాలనీల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనాధ ప్రాణాలు కాపాడిన మానవత్వం

హిందూపురం మే 23 ప్రభాతవార్త

ఆస్పత్రిలో చేర్పించిన దృశ్యం

మూడు రోజులుగా హిందూపురం రైల్వే స్టేషన్ ప్రాంతంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని వారాచారం తెలుసుకొని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి తెలుగుదేశం పార్టీ అనుబంధ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యుగంధర్ చింటూ మానవత్వం చాటుకున్నారు. 50 ఏళ్లు పైబడిన తమిళనాడుకు చెందిన వ్యక్తి కాళ్లకు చేతులకు గాయాలతో ఎండకు పడి ఉండడం తో శుక్రవారం ఉదయం పట్టణానికి చెందిన సన్నీ అనే ఒక వ్యక్తి ఆ దృశ్యాన్ని చూశాడు. యుగంధర్ కు సమాచారం ఇవ్వడంతో ఆ ప్రదేశానికి చేరుకొని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాట్లాడలేని దయనీయస్థితిలో ఉండగా వైద్య చికిత్సలు అందించడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడని వైద్య సిబ్బంది తెలిపారు.

వివాహ వేడుకలలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం మే 23 ప్రభాతవార్త

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డి పల్లి గ్రామంలో బోయ గోవిందు, సుశీలమ్మ, ఆహ్వాన మేరకు అమిలినేని నరేంద్ర బాబు ఆదేశాల మేరకు వివాహ వేడుకకు మండల పార్టీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు గారు హాజరై నూతన వధువు వరువులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంజుల వన్నూరుస్వామి, మాజీ వైస్‌సర్పంచ్ దొణతిమ్మరాయుడు, సంతే కొండాపురం సర్పంచ్ మల్లెలవనిత మల్లికార్జున, క్లస్టర్‌ఇంచార్జ్ అంకె ఓబులేష్, నాగరాజు, మల్లికార్జున, గంగయ్య, ఎర్ర కొండాపురం హనుమంత, భైరసముద్రం ప్రభాకర్, ఎర్రిస్వామి, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

ఘనంగా యోగా దినోత్సవం

అగళి, మే 23 ప్రభాతవార్త

యోగా చేస్తున్న తహశీల్దారు ఎంపిడిఓ తదితరులు

జూన్ 21 యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన అగళిలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో తహశీల్దారు సుబ్బారావు, ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ఎంపిడియో యాగవేంద్ర, ఎమ్మార్సి సిబ్బంది, శిక్షకులు శివశంకర్, హరిలు పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైన యోగాలో పాల్గొన్నారు. యోగా ఆవశ్యకతను తెలియజేశారు. యోగా వల్ల మానసిక, శారీరక, ఆనందం కలుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని, భారతదేశంలో యోగా పుట్టిందని, యోగాను ప్రపంచం ఆదర్శంగా తీసుకుంటోందని అలాంటి ఉత్తమైన కార్యక్రమాన్ని చేయడం సంతోషంగా ఉందని ఎంఈఓ చంద్రశేఖర్‌ణాయుడు అన్నారు.

రెవిన్యూ అధికారులారా మాకు న్యాయం చేయండి...!

నాలుగవ రోజు రిలే నిరాహార దీక్షలో అధికారులను కోరిన ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్స్...!

ధర్మవరం,మే23,(ప్రభాతవార్త)

నాలుగవ రోజు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న కార్మికులు,నాయకులు

ధర్మవరం పట్టణంలో ప్లంబర్ అండ్ ఎలక్ట్రీషియన్ కార్మికుల రిలే దీక్షలకు హాజరైన పలు పార్టీల నాయకులు వారి మద్దతు తెలుపుతూ కార్మికులకు న్యాయం చేసే వరకు తమ సంపూర్ణ మద్దతు వారికి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ... కార్మికుల సమస్యల గురించి ధర్మవరం పట్టణంలో గత రెండు నెలలుగా ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్ కార్మికులు 650.2,సర్వేనెంబర్ లో వారికి జరిగిన అన్యాయం గురించి విచారణ చేపట్టాలని కార్మికులు చేస్తున్న ఉద్యమాల ను రెవిన్యూ అధికారులు నీరు కార్చే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నాలుగు రోజులుగా ప్లంబర్స్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు రిలే దీక్షలు చేస్తున్న ఆర్డీవో ఎటువంటి స్పందన లేకుండా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఇది ఇలాగే కొనసాగితే కార్మికులను ప్రజాసంఘాల నాయకులను, మేధావులను, అఖిలపక్ష పార్టీ నాయకులను, అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని కార్మికులకు న్యాయం జరిగేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామనివారికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, మసూద్,రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్ధన్, మరియు మహిళా సమాఖ్య నాయకులు, లలితమ్మ లింగమ్మ ఈరమ్మ,తదితరులు పాల్గొన్నారు.మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులు...! ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్ తమకు న్యాయం చేయాలంటూ గత నాలుగు రోజులుగా ఈ రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పాల్గొన్నారు. ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మికుల రిలే దీక్షల కార్యక్రమానికి మద్దతు తెలపడానికి చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి , ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగప్ప , సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్, తిళీతీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పోతులయ్య కార్మికులకు మద్దతు తెలిపారు.

10వ తరగతి సప్లిమెంటరీ ఫిజికల్ సైన్సు పరీక్షకు 257 మంది గైర్హాజరు

-1,013 మందికిగాను 756 మంది విద్యార్థులు హాజరు

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన ఫిజికల్ సైన్సు పరీక్షకు 257 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 1,013 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 756 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంల్లో 223 మందికిగాను 163 మంది హాజరుకాగా 70 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 212 మందికిగాను 156 మంది హాజరుకాగా 56 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 180 మందికిగాను 137 మంది హాజరుకాగా 43 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కేంద్రంలో 206 మందికిగాను 159 మంది హాజరుకాగా 47 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 182 మందికిగాను 141 మంది హాజరుకాగా 41 మంది గైర్హాజరయ్యారు.

పరిటాలశ్రీరామ్‌కు టీడీపీ నాయకుల ఘనసన్మానం...!

సన్మాన కార్యక్రమంలో చేనేత ప్రముఖులు సందా రాఘవ...!

పరిటాల శ్రీరామ్‌ను సత్కరిస్తున్న చేనేత ప్రముఖులు,

ధర్మవరం, మే 23 (ప్రభాతవార్త)

ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ను ధర్మవరంకు చెందిన చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. మినీమహానాడులో చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ, సంధారవి, జింకా పురుషోత్తం, కొత్తపేట ఆది గజమాలతో సత్కరించారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను ప్రజలకే చేరువయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. ధర్మవరంలో శాంతికుసుమాలు నెలకొల్పామన్నారు.

దాడి కేసులో ముద్దాయి అరెస్ట్

డి. హిరేహాళ్, మే 23, (ప్రభాతవార్త)

అన్నదమ్ముల మధ్య చోటు చేసుకున్న గొడవలో తమ్ముడు అన్న పై దాడి చేసిన ఘటనకు సంబంధించి నిందితుడు రవిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్ ఐ అందించిన వివరాల మేరకు డి. హిరేహాళ్ మండల కేంద్రంలో ఈనెల 8న ప్రతాప్‌తమ్ముడు రవిని ఏదైన పనికి పోకుండా పని పాట లేకుండా జులాయిగా ఎందుకు తిరుగుతున్నావని అరిచినందుకు ఆగ్రహించిన తమ్ముడు అన్న పై కత్తితో దాడి చేసినట్లు ఆయన చెప్పారు. తమకు అందిన సమాచారం మేరకు దాడి కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

చేతివృత్తిదారులంటే ప్రభుత్వాలకు ఎందుకంత అలుసు...?

మాట్లాడుతున్న చేతివృత్తిదారుల సమాఖ్యరాష్ట్ర అధ్యక్షుడు జింకాచలపతి

ధర్మవరం, మే 23(ప్రభాతవార్త)

చేతివృత్తిదారులంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎం దుకంత అలుసు అని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జింకాచలపతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధులు పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్టీఓహోం కార్యాలయ ఆవరణంలో వారు మాట్లాడుతూ... సత్యసాయి జిల్లాలో ఈనెల 27న చేతివృత్తి దారుల సమావేశం జరుగుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టాలన్నారు. రజక, నాయిబ్రాహ్మణ, కుమ్మరి, వడ్రంగి, గొర్లపెంపకం, గీత కార్మికులు, మత్యకారులు చేతివృత్తిదారులు జీవనోపాదికోల్పోయితీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున చేతివృతి దారుల కోసం పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేతివృతి దారులసమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు లింగమయ్య, జిల్లా అధ్యక్షుడు నాగప్ప పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బదిలీల ఉచిత ఆన్ లైన్ సహకార కేంద్రం ఏర్పాటు...!

ధర్మవరం, మే 23(ప్రభాతవార్త)

మాట్లాడుతున్న యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, యూటీఎఫ్ నాయకులు

ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి సత్యసాయి జిల్లా పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉచిత సహకార కేంద్రం ఏర్పాటు చేసినట్టు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మొదటి సారిగా ఉపాధ్యాయ బదిలీలు జరుపుతోందని, బదిలీలకు సంబంధించిన ఏవైనా సమస్యల పరిష్కారానికి ఆన్లైన్లో ఆప్లికేషన్ సబ్మిట్ చేయుటకు బదిలీలు ప్రక్రియలో తలెత్తే సమస్యలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడానికి యూటీఎఫ్ ధర్మవరం డివిజన్ ఆధ్వర్యంలో సహకార కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్టు తెలిపారు. బదిలీలకు అర్హతకలిగిన ఉపాధ్యాయులందరూ ఇబ్బందులకు గురికాకుండా వారికి మార్గదర్శకత్వం అందించే విదంగా బదిలీల ప్రక్రియ ముగిసేవరకు పీఆర్టీ వీధిలోని యూటీఎఫ్ భవనల్లో సహకారం కేంద్రాన్ని నిరంతరం నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయలతో పాటు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ఈఅవకాశాన్ని ఉపయోగించుకుని బదిలీలలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లానాయకులు రామకృష్ణనాయక్, లతాదేవి,ధర్మవరం డివిజన్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య, అమరినారాయణరెడ్డి, జింకాహరి కృష్ణ, సకలచంద్రశేఖర్, పెద్దకోట్ల సురేశ్,బిల్లే రామాంజినేయులు, వెంకటకిశోర్, ఆంజనేయులు, కుళ్లాయప్ప, ఆదిశేషు, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

సర్కులర్ విజయంపై గేట్ మీటింగ్ నిర్వహించిన ఎన్ఎంయూ నాయకులు...!

గేటు మీటింగ్ నిర్వహిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

ధర్మవరం, మే 23(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వ 1/2019 సర్కులర్ విజయంపై ధర్మవరం ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. 1/2019 సర్కులర్ విజయంపై ఉద్యోగులందరూ కలిసికట్టుగా పోరాటం చేయడం జరిగిందని ఎన్ఎంయూ రీజనల్‌నాయకులు ఎస్ఎంసాబ్ తెలిపారు. ఈకార్యక్రమంలో రీజనల్‌నాయకులు మోహన్,ముత్యాలప్ప, డిపో చైర్మన్, అధ్యక్షులు, కార్యదర్శులు హనుమాన్, ప్రబాకర్, మధు, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, హరి, డిపో నాయకులు శం కరయ్య, వైపీఎన్ రెడ్డి, గోపాల్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల మండల జనసేన ఆధ్వర్యంలో... మండల కన్వీనర్ చౌదరికి సన్మానం

గోరంట్ల, మే 23 ప్రభాతవార్త

మండల కన్వీనర్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల కన్వీనర్‌గా ఎంపికైన బాలకృష్ణచౌదరిని గోరంట్ల జనసేన నాయకులు శుక్రవారం గోరంట్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు శాలువాలు, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కూటమి కోసం మరింత పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి సురేష్. ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తురి వెంకటేష్. జిల్లా పోగ్రామ్ కమిటీ సభ్యుడు పాగుతోట వెంకటేష్. మండల అధ్యక్షుడు సంతోష్. మండల నాయకులు. శ్రీనివాసులు. నరేష్. గోవిందప్ప. గాజుల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు చదువుపట్ల జిజ్ఞాస పెంచుకొని పెద్దస్థాయికి ఎదగాలి

-కిషోరి వికాసంలో జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయుడు

అవగాహన కల్పిస్తున్న జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయుడు

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

పిల్లలు చదువుపట్ల జిజ్ఞాస పెంచుకొని పెద్దస్థాయికి ఎదగాలని జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటమరణ నాయుడు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలో జరుగుతున్న కిశోరి వికాసం బాలికలకు సమ్మర్

కిషోరి వికాసం పోస్టర్లు విడుదల చేస్తున్న సీడీపీవో, ఏసీడీపీవో, జిల్లా వృత్తి విద్యాధికారి తదితరులు

కాంప్‌లో భాగంగా 7వ రోజు 'ఉన్నత విద్యా నైపుణ్యాలు-కెరీర్' అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి, ఏసీడీపీవో ఎల్లమ్మతోపాటు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్ తరువాత అందుబాటలోవున్న వృత్తి విద్యా కోర్సులను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న 11 నుంచి 18 సంవత్సరాల వయసుగల బాలికలు అధికారులు చెప్పిన విషయాలను విని పాటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్‌వైజర్లు ఉమారాణి, పద్మావతి, విజయ, అరుణ, రాజేశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఒక కుటుంబంలో సభ్యుల ఓట్లన్నీ ఒక పీఎస్ పరిధిలోనే ఉండాలి

-స్పెషల్ ఆఫీసర్, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ -బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించి సూచనలు

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్

ఒక కుటుంబంలో సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోనే ఉండాలని స్పెషల్ ఆఫీసర్, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడిటోరియంలో శుక్రవారం నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో సభ్యుల ఓట్లు ఒక పీఎస్‌లో కాకుండా వివిధ పీఎస్‌లలో ఉండటం చేత వారు ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని రాజకీయ పార్టీలు చెబుతున్నాయన్నారు. ఇందుకు ఫారమ్-8 సవరణల్లో భాగంగా ఇంటింటికీ వెళ్లి క్లెములు స్వీకరించి ఒక కుటుంబంలోని సభ్యుల ఓట్లన్నీ ఒకే పీఎస్‌లో చేర్చాలన్నారు. అదేవిధంగా ఫారమ్-7 ద్వారా చనిపోయిన ఓటర్లను తొలగించాల్సి ఉంటుందని అంతకు ముందు నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉరవకొండ తహశీల్దార్ మహబూబ్‌బాషా, విడపనకల్లు, వజ్రకరూరు ఇంచార్జ్ తహశీల్దార్లు చంద్రశేఖర్, నరేష్‌కుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన బూత్ లెవెల్ ఆఫీసర్లు

మాతా శిశు సంరక్షణ సేవలు మెరుగు పడాలి

-సెక్టార్ మీటింగ్‌లో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

పీహెచ్‌సీలో జరిగిన సెక్టార్ మీటింగ్‌లో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ పావని

మాతా శిశు సంరక్షణ సేవలు (ఆర్‌సీహెచ్) మరింత మెరుగువడాల్సిన అవసరం ఉందని వైద్యాధికారిణి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో శుక్రవారం సెక్టార్ మీటింగ్ నిర్వహించి రికార్డులను తనిఖీచేసి సిబ్బంది నుండి నెలవారి రిపోర్టులు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల సర్వే వేగవంతం చేయాలని, ఏపీహెచ్ఏ ఐడీలు త్వరితగతిన చేయాలని, క్షయ వ్యాధి సర్వే పకడ్బందీగా నిర్

03ATP23_03ATP23.qxd 23-05-2025 PM 10:50 Page 1

ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చు

- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓనల్లప్ప

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

స్తానిక గనేనాయక్ భవన్ వద్దగల సిఐటియు జిల్లా కార్యాలయంలో శ్రీరామ రెడ్డి, శ్రీ సత్య సాయి వాటర్ వర్కర్స్ రెండు రోజులపాటు శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, యూనియన్ జిల్లా నాయకులు ఎర్రిస్వామి, రాము, వన్నూరప్ప, వన్నూరుస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లా డుతూ.. కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను భంగం కలిగిస్తూ కనీస వేత నం బోనస్సు, గ్రాటిట్యూడ్ పిఎఫ్, ఈఎస్ఐ తదితర హక్కులను తొలగిస్తూ యాజ మాన్యానికి అనుకూలంగా చట్టాలు చేస్తూ కార్మికులకు హక్కులు లేకుండా చేస్తోందన్నారు.

ఉద్యోగ భద్రత పాలకుల దయాదాక్షి న్నాళ్లపైన ఆధార పడి ఉన్నదని కార్మిక వర్గం ఉద్యోగ భద్రత కోసం పోరాటా లు చేయాల్సి వస్తోందన్నారు. దేశంలో పెట్టుబడు దారులు దేశ సంపదను సహజ వనరులను లూటీ చేస్తోం

శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అమర్‌నాథరెడ్డి, ఓబులు తదితరులు

దన్నారు. కార్మికుల తమ హక్కులను సాధించుకోవాలంటే బలమైన ఐక్య ఉద్యమాలను సమరశీలంగా నిర్వహించాలని కోరారు. డాక్టర్ గేయా నంద్ శాస్త్రీ ఆలోచన ఉన్నది ఉన్నట్లుగా చూసినప్పుడే వాస్తవాలు తెలుస్తా యన్నారు. అప్పుడే నిజమైన వాస్తవమైనది ప్రజలకు అర్థ మవుతుంది లేదంటే ఏ నినాదం వెనక ఏ వర్గ ప్రయోజనాలు దాగి ఉన్నాయో అర్థం చేసుకోలేనంత కాలం మోస పోతూ ఉంటారన్నారు. అందుకే వాస్తవాల మీద నిలబడి ప్రశ్నించాలన్నారు. తరిమెల అమర్నాథ్‌రెడ్డి రక్తదానం మీద అవగాహన కల్పించారు.

కిషోర బాలికలకు అవగాహన సదస్సు

- సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల,
మే 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో కిషోరి వికాసం కార్యక్రమం కింద ఈ నెల 2వ తేది నుంచి జూన్ 10వ తేది వరకు వేసవి సెలవులలో ప్రత్యేక అవగాహన సదస్సులు 11 నుంచి 18 సంవత్సరాల బాలికలకు ప్రతి వారంలో మంగళవారం, శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సిడి పిఓ ఉమాశంకరమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ.. కిషోర బాలికలకు దూర విద్య, ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ గురించి అవగాహన కల్పిస్తూ వాటితోపాటు పోషకాహారం, రుతుక్రమ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, చట్టాలు, హక్కులు, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, వృత్తి విద్య, ఫోక్సో చట్టం, జీవనోపాధి, డయల్ 100, 1098, 112, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ వంటి అనేక విషయాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, కౌశల్య, వాణిశ్రీ, ఉమాదేవి, మహిళా పోలీసు శిల్ప, అంగన్‌వాడి ఆయాలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ

ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన శ్రీనివాసనాయక్

శింగనమల,
మే 23 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని శుక్రవారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మర్యాద పూర్వకంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం లో వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసనాయక్, ఉపాధ్యక్షులు వడిత్యా గోవిందనాయక్, జిల్లా కార్యదర్శి సాకే ఆనంద్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలూరు సాంబశివారెడ్డితో వైసిపి నేతలు

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం రూరల్ మే 23 ప్రభాతవార్త :

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం లో వర్మీ కంపోస్ట్ ఎరువును తయారుచేసి గ్రామంలో గల కావలసిన రైతులకు అందజేస్తామని ఎంపీడీఓ దివాకర్, ఈఓఆర్‌డి వెంకట నాయుడు, కార్యదర్శి మల్లికార్జు న తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం కందు కూరు గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని వారు పంచా యతీ కార్యదర్శి మల్లికా ర్జునతో కలిసి సందర్శించి వాటిలోని వానపాముల నుంచి తయారైన ఎరువు లను పరిశీలించి, గ్రామంలోని పలు వీధుల్లో కార్మికులు ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్త పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామాల్లో ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి వాటిని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి వాటి నుంచి ఎరువును తయారు చేయడం జరిగిందని తయారుచేసిన ఎరువును గ్రామంలో కావలసిన రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి అశోకబాబు,సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో తయారైన ఎరువును పరిశీలిస్తున్న అధికారులు

వివాహానికి ఆర్థిక సాయం

- వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకట రమణ

శింగనమల,
మే 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన సాలప్ప కుమారుడు నగేష్- కావ్యశ్రీ వివాహానికి శుక్రవారం వైఎస్ఆర్‌సిపి నాయకులు నాగల గుడ్డం దాసరి వెంకటరమణ హాజరై నూతన వధువరులను ఆశీర్వ దించి 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ వైవాహిక జీవితం నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దాసరి వెంకట రమణ

రేపు ఏపీజీఈఏ జిల్లా కార్యవర్గం ఎన్నికలు

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా ఎన్నికలను ఈనెల 25వ తేదీ (ఆదివారం) నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు గోపి కృష్ణ, జిల్లా కార్యదర్శి రాము నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల అధికారిగా ఏపీజీఈఏ రాష్ట్ర కార్యదర్శి వి.కృష్ణ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా కడప జిల్లా అధ్యక్షులు రఘురాం నాయుడు, ఎన్నికల పరిశీలకులుగా కడప జిల్లా సెక్రెటరీ సుదర్శన్ రెడ్డిలను నియమించడం జరిగిందన్నారు. వీరి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం ఎన్నికలు జరుగుతాయన్నారు. కావున జిల్లాలోని వివిధ తాలూకాలో ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, అనంతపురం జిల్లా ఉద్యోగులు అందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు విశ్రాంతి ధామం శంకుస్థాపన

అనంతపురం వైద్యం మే 23 ప్రభాతవార్త

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగి సహాయకులు ఉండడానికి నిర్మించదలచిన విశ్రాంతి ధామం ను అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ చేతుల మీదుగా శనివారం శంకుస్థాపన చేయనున్నట్లు సర్వజన వైద్యశాల సూపరిండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ శంకుస్థాపన కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వెంకటేశం ,జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ విశిష్ట అతిథిగా హాజరవుతారని తెలిపారు.

కనకదాస ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం (2024-2025)లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారికి ఈనెల 25వ తేదీ (ఆదివారం) అనంతపురం గుత్తి రోడ్డు లోని కనకదాస కల్యాణమండపంలో ప్రధానం చేయనున్నట్లు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అర్వేటి పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగళకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కుట్టుమిషన్ శిక్షణకేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ

బుక్కరాయసముద్రం మే 23 ప్రభాతవార

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాల మేరకు, మహిళలకోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుట్టుమిషన్ శిక్షన కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ దాసరి సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కుట్టుమిషన్లు పనితీరుపై ఆరా తీస్తు కుట్టుమిషన్లు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో తనే స్వయంగా కుట్టుమిషన్ మీద పనిచేస్తూ పరిశీలించారు. కుట్టుమిషన్లద్వార శిక్షణ పొందుతున్న మహిళలు తక్కువ సమయంలోనే ఎం తో నైపుణ్యం కనపరచడం పట్ల ఎంపీపీ సునీత హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలు ఇంతమంచి అవకాశాన్ని కల్పించి నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితమ్మ,ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ కి ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.



కుట్టుమిషన్ ను పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

వి.ఆర్.ఓ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా స్వరూప

బుక్కరాయసముద్రం, మే 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ రిక్రూట్మెం ట్ గ్రేడ్ II విఆర్ఓ అసోసియేషన్ (రిజిస్టర్ నంబర్-113/2025) స్టేట్ జాయింట్ సెక్రటరీగా అనంతపురం జిల్లాలోని బుక్కరాయ సముద్రం మండలం లో విఆర్ ఓగా విధులు నిర్వహిస్తున్న స్వ రూప్ ఎన్నికయ్యారు.ఈ ఎన్ని క పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తూ స్వరూప్‌కు అభినందనలు తెలిపారు.ఈ సందం ర్భంగ స్వరూప్ మాట్లడుతూ విఆర్ఓ అసోసియేషన్‌కు స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఎన్ని చేసినందకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ తోటి ఉద్యోగస్తుల సమస్యలపై కమిటీ సమావేశాల్లో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా మన్నారు.

స్వరూప్

క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టు అందుబాటులో

బుక్కరాయసముద్రం, మే 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కంద్రంలో వాల్మీకి కళ్యాణ మండపం ఎదు రూగా పెట్రోల్ బంకు ప్రక్కన క్రికెట్ క్రీడాకా రులకు నెట్ ప్రాక్టీస్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కోర్టును శుక్రవారం సిఐ పుల్లయ్య ప్రారంభించారు .క్రికెట్ ప్రాక్టీస్ చేసుకో నేవారు ఉదయం అయితే గంటకు 500 చార్జు, నైట్ అయితే 600 చార్జిచేస్తారు, బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో తొలిసారిగా క్రికెట్ ప్రాక్టీస్ అందు బాటులోకి వచ్చింది. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమా న్యకోరుచున్నారు.ఈ కార్యక్రమంలో సిఐ పుల్లయ్య తోపాటు పసుపుల శ్రీరామిరెడ్డి, ఓబులపతి, నందినేని రాము, క్రిష్ణ, అక్కులప్ప, మనోహర్,అన్నేరి ఆది,పెద్ద కొండయ్య, రంగా, లక్ష్మినా రాయణ, చెరుకూరి నారాయణస్వామి, చెదుళ్ళ నారాయణ స్వామి, బాలు, శివా, గొట్లూరు సురేష్,ఎర్రి స్వామి,మునీంద్ర, ముని, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతున్న సిఐ పుల్లయ్య

17 ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం

అనంతపురం కలెక్టరేట్, 23 ప్రభాతవార్త

అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం 17 ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో ప్రభుత్వానికి 1,01,900 రూపాయలు సమకూరినట్లు సిఐ కె.సాయినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాల్గవ పట్టణ సిఐ కె.సాయినాథ్, ఎస్ఐలు కె.ప్రసాద్, పి.విజయ భాస్కర్‌నాయుడు, జిఎస్‌టి అధికారులు, విఆర్ఓలు, పలువురు గుజిరి, మోటార్ సైకిల్ వర్క్‌షాప్ యజమానులు పాల్గొన్నారు.

అన్ని డిఎస్సీల మెరిట్ జాబితాలు అందుబాటులో ఉంచాలని అడక్వసి ప్రకటించాలి - ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయుల నియామక జాబితాలు 2002 డిఎస్సీ లేవని సంబంధిత అధికారులు చెప్పడంతో విస్తుపోతూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు ఫోర్టో జిల్లా నాయకులు శ్రీనివాసులు, కరణం హరికృష్ణ, ఎపి ఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ ఎస్ఎల్‌టిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, జిల్లా నాయకులు వై.ఆదిశేషయ్య, నరసింహారెడ్డి, ప్రభాకర్, రాజశేఖర్‌రెడ్డి, ఎపియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి తదితరులు ప్రకటనలో తెలిపారు. పదోన్నతులు, బదిలీలకు, మెరిట్ జాబితాలు అందుబాటులో ఉంచాల్సిన ఆవశ్యకత ఉంది, కాబట్టి ఉపాధ్యాయుల అనుమానాల నివృత్తికి అన్ని డిఎస్సీల మెరిట్ జాబితాలు అందుబాటులో ఉంచాలని అడక్వసి ప్రకటించాలని కోరారు.

కరోనా కేసులపై సన్నద్ధం

అనంతపురం వైద్యం మే 23 ప్రభాతవా క్తరణ మహమ్మారి దేశంలో మరొకసారి విజృంభిస్తున్న తరుణంలో అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా కేసులను ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నామని జిజిహెచ్ సూపరింటెండెంట్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అన్నార ఇందుకోసం డాక్టర్ రామస్వామి నోడల్ అధికారిగా నియమించామని 10 వెంటిలేటర్స్,10 ఫ్లోమీటర్స్ సిద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు. మాతా, శిశు మరణాలు అరికట్టాలి డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ బి .దేవి అనంతపురం వైద్యం మే 23 ప్రభాతవాఅనంతపురం జిల్లాలో మాతా శిశు మరణాలను సాధ్యమైనంత వరకు అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి అన్నారు. మాతా శిశు మరణాలపై శుక్రవారం వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరణాలు సంభవించినప్పుడు గతంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో ఆరోగ్య చరిత్రను తెలుసుకొని అది వేరే రోగికి పునరావృతం కాకుండా చూడాలని సూచించారు గర్భిణీ స్త్రీలు ప్రసవం తర్వాత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దు వసీం

- మీ అవినీతిని ప్రశ్నిస్తే మైనార్టీలను అవమానించినట్టు కాదు - మేయర్ వసీం వ్యాఖ్యలపై కార్పోరేటర్ బాబా, టిడిపి నేతలు మధు, రాయల్ మధులు కౌంటర్ - ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదంటూ ఆగ్రహం

అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి గురించి మాట్లాడితే మేయర్ వసీం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని కార్పోరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి నేతలు మధుసుధన్‌గౌడ్, రాయల్ మధు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో వారు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. కార్పోరేటర్ జనబలం బాబా మాట్లా డుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి మీ హయాంలో జరిగిన అవినీతి గురించి మాత్ర మే ప్రశ్నించారని ఆయన మైనార్టీల గురించి ఎక్కడా మాట్లాడలేదన్నారు. కానీ మిమ్మల్ని ప్రశ్నిస్తే మైనార్టీలను కించపరిచినట్లుగా మాట్లాడటం సరైంది కాదన్నారు. నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి గురించి ఎన్నోసార్లు కౌన్సిల్ సమావేశంలోనే వైసిపి కార్పోరేటర్లు ప్రశ్నించిన విషయాన్ని మర్చి పోయారా అంటూ నిలదీశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతోనే 2.05 కోట్ల రూపాయలతో వాహనాలు కొనుగోలు చేశారని బాబా స్పష్టం చేశారు. ఉన్నత చదువులు చదువుకొని కోటు వేసుకుని విదేశాల్లో తిరగడం కాదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలంటా చురకలంటించారు. మరోసారి నోరు జారితే ఊరుకునేది లేదనే వ్యాఖ్యలు ఏం సందేశాన్ని ఇస్తున్నాయని వారు ప్రశ్నించారు. ఎంపిపి కాకముందు నుండి ఆయన రాజకీయాల్లో వున్నారని ఆయన రాజకీయ అనుభవం గురించి మాట్లాడే స్థాయి మీకు లేదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కేవలం 48 రోజుల్లో వచ్చి నాలుగు దశాబ్దాలు చరిత్ర వున్న వారిని కూడా ఇంటికి పంపారన్నారు. 23 వేల మెజారిటీతో విజయం సాధించా రంటే దగ్గుపాటి రాజకీయ చతురత ఎలాంటిదో తెలుసుకోవచ్చు న్నారు. సొంత పార్టీలోనే ఆయన్ని ఎదగనివ్వకుండా చేయాలని చూసినా ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని ఎమ్మెల్యే అయ్యారన్నా రు. అస్తవ్య స్తంగా వున్న నగరపాలక సం స్థను ఆయన గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కేవలం మీరు డంపింగ్ యార్డ్‌లో చేసిన అవినీతి గురించి మాత్రమే ఆయన మాట్లా డారని ఇంకా చాలా వాటిల్లో అవినీతి జరిగిందని మీ సొంత కార్పోరే టర్లు చెప్పిన విషయాలు గుర్తు లేదా అంటూ నిలదీశారు. మీ అవినీతి గురించి మాట్లాడితే మైనారిటీ సమాజానికి ఆపాది స్తున్నారంటే మీరు ఎలాంటి రాజకీ యాలు చేస్తున్నారో అర్థమవు తున్నా యన్నారు. అంతే కాకుండా టిడిపి నాయకులను కార్యకర్త లను రెచ్చగొట్టే విధంగా మేయర్ వ్యాఖ్యలు వున్నాయని మండిపడ్డారు. మీరు ఎలాంటి అవినీతి చేయకపోతే నిజాయితీ నిరూపించుకోవాలని వారు సూచించారు.

మాట్లాడుతున్న కార్పోరేటర్, టిడిపి నాయకులు

౨౦ శాతం విత్తన వేరుశనగ అన్ని రకాల విత్తనాలు పంపిణీ చేయాలి

- ఈనెల 26న జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

- ఏ పి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున పిలుపు

అనంతపురం మే 23 ప్రభాతవార్త

90 శాతం విత్తన వేరుశనగ అన్ని రకాల విత్తనాలు పంపిణీ చేయాలి కోరుతూ ఈనెల 26న జిల్లా కలెక్టర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుతల . మల్లికార్జున మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా ముందస్తుగా కురుస్తున్న వర్షాలతో రైతు భూములను దుక్కుల ం చేసుకుని విత్తనాలకు సిద్ధమవుతున్నారన్నారు. ప్రభుత్వం రైతు లకు సబ్సిడీతో అందించే వేరుశెన క్కా యలు ఇంతవరకు వ్యవసాయ గోడౌన్ నందు సిద్ధం చేయలేదన్నారు.

సకాలంలో వర్షాలు కురుస్తున్నందున మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90 సబ్సిడీతో రైతులకు ఇవ్వాలన్నారు.. ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ కాయలు అందించాలన్నారు . గతంలో వేరుశనగ పంట సాగు చేసి సకాలం లో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారున్నారు. రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. విత్తన శుద్ధి మందులను ప్రభుత్వం ఉచిత ంగా పంపిణీ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇస్తానన్న అన్నదాత సుఖీభవ పథక ం ద్వారా ఇస్తామన్న 20 వేల రూపాయలు ఒకేసారి రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి. రామా ంజనేయులు, పండ్లతోటల రైతు సంఘం జిల్లా నాయకులు వి.కె. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

మద్యం షాపులు బార్లు సమయపాలన పాటించాల్సిందే

ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెండెంట్ రామ్మోహన్ రెడ్డి

అనంతపురం వైద్యం, మే 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న మద్యం షాపులు ,బార్లు సమ య పాలన ఖచ్చితంగా పాటించి క్రయవిక్రయాలు జరపాలని అనంతపురం ప్రొహి బిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారా యణతో కలిసి గురువారం రాత్రి 10 గంటల తర్వాత నగరంలోని అన్ని మద్యం షాపులు ,11గంటల తర్వాత బార్లు విక్రయాలు జరగకుండా గస్తీ నిర్వహిం చారు .ఈ గస్తీలలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సైలు జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి, జయ నరసింహ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బార్లు షాపులు సమయపాలనపై తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు

టొయోటా మెగా సమ్మర్ సెలబ్రేషన్...

- ఉచిత కార్ హెల్త్ చెకప్

అనంతపురం కల్చరల్, మే 23 ప్రభాతవార్త

టొయోటా మెగా సమ్మర్ సెలబ్రేషన్‌ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. మెగా సమ్మర్ సెలబ్రేషన్‌లో భాగంగా తమ కస్టమర్‌ఫస్ట్ సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది. ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

పెద్దవడుగూరులో భూ సమస్యల పరిష్కార వేదిక

అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు

మాట్లాడుతున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

పెద్దవడుగూరు, మే 23 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూకు సంబంధించిన 8 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ భూమి సమస్యల వల్ల గ్రామాల్లో గొడవలు జరగరా దని సమస్యలు వుంటే రెవెన్యూ, పోలీసుశాఖల ద్వారా పరిష్క రించుకో వాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండల తహశీల్దార్ ఉషారాణి, ఎస్ఐ ఆంజనేయులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

పలు వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్,
మే 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం, రూరల్ ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన పలు వేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణం పుట్లూరు రోడ్డులో వున్న పద్మావతి కల్యాణమండపం, పట్టణ సమీపంలోని ఆంధ

త్వరలో పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ ప్రాంతాలకు త్రాగునీరు

- పనులు వేగంగా జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే పరిటాల సునీత - అటవీ ప్రాంతంలో తాగునీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన సునీత - ఉన్నత స్థాయిలో చర్చించి ఫారెస్ట్ క్లియరెన్స్ చేయించిన ఎమ్మెల్యే సునీత - ఇక తాగునీటి సమస్య ఉండదన్న ఎమ్మెల్యే సునీత

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు పీఏబిఆర్ నుంచి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం ఆమె వడ్డుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో జరుగుచున్న పైప్ లైన్ పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి 97 కోట్ల నిధుల తో పనులు చేపట్టారు. పీఏబిఆర్ నుంచి తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆత్మకూరు మండలంలో 17పంచాయతీ లలోని 25 గ్రామాలకు, అనంతపురము రూరల్ మండలంలో 16 పంచాయతీలలోని 23 గ్రామాలకు త్రాగునీరు అందనుంది. అయితే పైప్ లైన్ నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. పంపనూరు ఫారెస్ట్‌లో 2.1కిలో మీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల గొరిదిండ్ల ఫారెస్ట్‌లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందని ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు వర కు పైపులైన్ దాదాపు పూర్తైంది. ఆత్మకూరు నుంచి అనంతపురం వరకు 6.0 కిలోమీటర్లకు పైపులు టాటా కంపెనీ ఖరగ్ పూర్ నుంచి తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ పని పూర్తి అయిన వెంటనే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీటి సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో చిన్నం పల్లి, సజ్జలకాలువ, సిండికేట్ నగర్, అక్కంపల్లి, సోమలదొడ్డి, నరసనాయునికుంట, ఎం.బి. పల్లి, ఆకుతోటపల్లి కక్కల పల్లి, ఎస్.కె.యూని వర్సిటీలలో ఓ.హెచ్. ఎస్.ఆర్ ట్యాంక్‌ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రెండు మండలాల పరిధిలో ఇక తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

శింగనమల క్రాస్ వద్ద వాహనాల అండర్ పాస్ ఏర్పాటు చేయండి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

జాతీయ రహదారి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎంపి

శింగనమల, మే 23 ప్రభాతవార్త

శింగనమల క్రాస్ వద్ద వాహనాల అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఎంపి అంబికా లక్ష్మినారాయణతో, జాతీయ రహదారుల అధికారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎంపి కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణతో ప్రత్యేకంగా సమావేశమై, వినతిపత్రం అందించారు. జాతీయ రహదారి అనంతపురం నుంచి గుంటూరు 544డి నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టు పరిధిలో శింగనమల క్రాస్ వద్ద వాహనాల అండర్‌పాస్ నిర్మాణం అత్యవరమై ఉందని, ప్రజలకు జరుగుతున్న ప్రమాదాలను ఆమె వారికి వివరించారు. ఈ విషయంపై ఎంపి అంబికా లక్ష్మినారాయణ స్పందిస్తూ.. ప్రాజెక్టు అమలు దశలో ఉండే ఈ సమయంలో వాహనాల అండర్‌పాస్ నిర్మాణాన్ని ప్రణాళికలో చేర్చడం, సాంకేతికంగా సాధ్యమవుతుందని, ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జాతీయ రహదారుల ఉన్నతాధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ నియోజకవర్గ సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ విషయం అత్యవసర అంశంగా భావించి త్వరితగతిన పరిష్కరించాలని ఎంపి కోరారు. ఈ కార్యక్రమంలో శింగనమల టిడిపి నేతలు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, పసుపుల శ్రీరామిరెడ్డి, బిసి బాబు, చితంబర దొర, చిదా నంద నాయుడు, గుర్రం లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలోని ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీటిని అందించాలి..!

-ముఖ్యమంత్రులందరూ మనవాళ్లే అయినా సీమకు అన్యాయమే జరుగుతోంది - హెచ్ఎల్‌సీ ఆధునికీకరణ పూర్తిచేసి తుంగభద్ర సమాంతర కాలువ నిర్మించాలి - గుంతకల్లు రైల్వే డివిజన్‌ను విస్తరించి అనంతలోనే ఏయిమ్స్ ఏర్పాటు చేయాలి - కడపలో జరిగే టీడీపీ మహానాడుతో చంద్రబాబు వీటిపై తీర్మాణాలు చేయాలి -హంద్రీనీవాపై సవాళ్ళు కాదు ముఖ్యం టీడీపీ, వైసీపీలు చిత్తశుద్ధితో ముందుకెళ్లాలి -విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేసి సాగునీటిని అందించి వ్యవసాయాన్ని బ్రతికించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధు సూదన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. రాష్ట్రానికి రాయలసీమ ప్రాంతానికి చెందినవారే ఎక్కవ సమయం ముఖ్యమంత్రులుగా ఉన్నా, ఉంటున్నా ఈ ప్రాంతానికి ప్రయోజనం చేకూరడంలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టును చేపట్టి జిల్లాకు క్రిష్ణా జలాలను తీసుకురాకపోయి ఉంటే పరిస్థితి మరింత దయనీయంగా ఉండేదన్నారు. రా ష్ట్రానికి 5వ సారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న నారా చంద్రబాబునాయుడు రాయలసీమకు, ముఖ్యంగా కరువు పీడిత అనంతపురం జిల్లాకు న్యాయం చేయాలన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 80వేల క్యూసెక్కుల సామర్థానికి పెంచి గాలేరు, నగరిను హంద్రీనీవాతో అనుసంధానం చేయాలన్నారు. హంద్రీనీవా నీటిని కర్నూల్, అనంతపురం, గాలేరు-నగరి నీటిని చిత్తూరు జిల్లాకు వినియోగించుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువనే 10వేల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా వెడల్పు చేసి డిస్ట్రిబ్యూట రీ కాలువలు పూర్తి చేసి ప్రతిపాదిత ఆయకట్టుతోపాటు అవకాశవున్న ప్రతి ఎకరాకు నీటిని అందించాలని, సెకెండ్ ఫేజ్‌లో జరుగుతున్న లైనింగ్ పనులను ఆపాలన్నారు. మడకశిర బ్రాంచి కెనాల్‌ను పూర్తి చేయాలని కోరారు. దివంగత వైఎస్సార్ రాయలసీమలోని 6.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని లక్ష్యంతో పనిచేశారని దాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. హెచ్ఎల్‌సీ ఆధునికీకరణ పనులు పూర్తిచేసి తుంగభద్ర సమాంతర కాలువ చేపట్టాలని ఈ విషయమై కర్నాటక ప్రభుత్వంతో చర్చించాలన్నారు. శ్రీశైలం జలాశయంలో పేరుకుపోయిన పూడికను తొలగించి 284 టీఎంసీలు నిలువ ఉండేలా ఆ నీటిని రాయ లసీమకు వినియోగిం చుకునేలా చూడాలన్నారు. శ్రీశైలంలో పూ డిక ద్వారా 100 టీఎంసీల నీ రు వృధా అవుతు న్నాయని అలుగు, సిద్దేశ్వరం బ్యారేజీలు నిర్మించి ఆనీటిని రాయల సీమ కు వినియోగించాలన్నారు. కడప లో ఉక్కు కర్మాగారం ఏర్పాటుచే సి కర్నూల్‌లో హైకోర్టు, మా నవ హక్కుల ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయాలని వై.మధుసూదన్‌రెడ్డి కోరారు. గుంతకల్లు రైల్వే డివిజిన్‌ను విస్తరించి పునర్విభజన చట్టంలో పొందు పర్చిన విధంగా ఎయిమ్స్‌ను అనంతపు రంలోనే నెలకొల్పాలన్నారు. రైతులు పండిం చిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి 5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలన్నారు. సీమలో ఏర్పాటు చేస్తున్న సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల కోసం తీసుకొంటున్న భూములకు ఎకరానికి లక్ష రూపాయలు ఇచ్చేలా జీవో తేవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్ అవకాశాన్ని వినియోగించుకొని ఈనెల 27 నుండి 3 రోజు లపాటు కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో వీటిపై తీ ర్మాణాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. టీడీపీ, వైఎ స్సార్‌సీసీ నాయకులు హంద్రీనీవాపై సవాళ్లు విసురుకోవడం మాని నిజం గా చిత్తశుద్ధి ఉంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో 4.5 లక్షల ఎకరాలకు నీటిని అందించడానికిగాను కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, కార్యదర్శి వడ్డే శీనా, నాయకులు షోయబ్, చంద్ర, హరి, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తతో సంపద తయారీ కేంద్రం నిర్వహణ మరింత మెరుగుపడాలి..!

- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-I పి.ఊర్మిళదేవి - ఉరవకొండలో ఎస్‌డబ్ల్యూపీసీ, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులు తనిఖీ - ఎస్‌డబ్ల్యూపీసీకు విద్యుత్ సౌకర్యం కల్పించి మెరుగుపరుస్తామని వెల్లడి

ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-I పి.ఊర్మిళదేవి తదితరులు

అధికారులకు సూచనలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-I పి.ఊర్మిళదేవి

క్లాప్ మిత్రలతో మాట్లాడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-I పి.ఊర్మిళదేవి

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

చెత్తతో సంపద తయారీ కేంద్ర (ఎస్‌డబ్ల్యూపీసీ) నిర్వహణ మరింత మెరుగుప డాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్-1 పి.ఊర్మి ళదేవి అన్నారు. శుక్రవారం ఆమె రాష్ట్ర ఎంఐఎస్ కన్సల్టెంట్ ఎ.శివనారాయణ, పీఎంయూ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి.సందీప్ తో కలిసి ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుంతకల్లు రోడ్డు లోగల ఎస్‌డబ్ల్యూపీసీతోపాటు పట్టణ ంలోని మురుగునీటి కాలువలు, పారి శుద్ధ్య నిర్వహణను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పి.ఊర్మి ళదేవి మీడియాతో మాట్లాడు తూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మెన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్‌తో మాట్లాడి ఉరవకొండలో ఎస్‌డబ్ల్యూపీసీ తదితరాల నిర్వ హణ ఎలా జరుగుతోందని చర్చించారని ఈ క్రమంలోనే క్షేత్రస్థాయిలో వాస్త వాలు తెలుసుకోవడానికి తాము ఇక్కడికి వచ్చామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లోని ఎస్‌డబ్ల్యూ పీసీలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పం మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పక్కా ప్రణాళికతో ముందుకెళుతోందన్నారు.

ఉరవకొండలోని ఎస్‌డబ్ల్యూపీసీకు విద్యుత్ సౌకర్యం కల్పించి నిర్వహణ మరింత మెరుగు పడేలా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీ డీవో బి.వి. రవిప్రసాద్, ఈవో ఆర్‌డీ పి.సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్, ఆర్‌డబ్ల్యూ ఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఐజయ్య, సైట్ ఇంజనీర్ దాక్షాయణి, ఎస్‌డబ్ల్యూ ఎం కన్సల్టెంట్ సునీత, ఎంఐఎస్ కన్సల్టెంట్ జ్యోతి, ఎల్‌డబ్ల్యూ ఎం కన్సల్టెంట్ జ్యోతి, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, ఎం.రామాం జినే యులు, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీలో జరుగాల్సిన పని జరుగడంలేదు : ఎస్‌డబ్ల్యూపీసీలో జరుగాల్సిన పని జరుగడంలేదని చుట్టూ గుట్టలు గుట్టలుగా చెత్త పోసి వదిలేశారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-1 పి.ఊర్మిళదేవి అసహనం వ్యక్తం చేశారు. ఉదయం చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా అక్కడి క్లాప్ మిత్రలతో మాట్లాడారు. ఇంట్లోని చెత్తను ప్రజలకు బయటకు వేస్తే అక్కడి నుండి ఇక్కడికి తెచ్చి బయట పడేయడంవల్ల చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి కనిపిస్తోందన్నారు. ఇక్కడ తడిచెత్త అధికంగా ఉండటంవల్ల దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్పష్టమవుతోందన్నారు. చెత్త గుట్టలు ఎప్పటికి కరుగుతాయని చెత్తతో సంపద తయారీ కేంద్రం ఇంత పెద్దగా ఉన్నా ఇక్కడ సంపద తయారీ లేదన్నారు. ఏరోజు కారోజు తడి. పొడి చెత్తను వేరుచేసి వాటితో సంపద తయారు చేసుకొని తద్వారా వచ్చే ఆదాయాన్ని క్లాప్ మిత్రలే తీసుకో వచ్చన్నారు. 7 సంవత్సరాల నుండి మీరు పనిచేస్తున్నా ఏం చేశారని క్లాప్ మిత్రలను ప్రశ్నించారు. చెత్తకు ఎట్టిపరిస్థితుల్లోనూ నిప్పుపెట్టొద్దని సూచించారు. ముందు మెరుగైన పనితీరు ప్రదర్శించాలని ఆపై జీతాలు పెంచమని అడగాలని ఈ సందర్భంగా అన్నారు.

నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ శస్త్రచికిత్సలపై దృష్టిని కేంద్రీకరించాలి

- వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ - పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

.వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ఫార్మసీలో డేటా అప్డేషన్‌పై అడిగి తెలుసుకకుంటున్న జిల్లా కలెక్టర్

.వైద్యులు అందిస్తున్న వైద్యసేవలపై రోగిని అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

సిహెచ్‌సీ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.

పామిడి, మే 23 ప్రభాతవార్త

రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందజేస్తూనే శస్త్రచికిత్సలపై దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వైద్యులను ఆదేశించారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మౌళిక వసతులు.. వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయా.. ప్రభుత్వ సేవలు అందుతున్నాయా.. అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సేవలు బాగానే అందుతున్నాయంటూ శస్త్రచికిత్సలపై దృష్టిని కేంద్రీకరిస్తూ స్కానింగ్స్ పెరగాలని నెలలో 20 డెలివరీలు జరగాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. వైద్యసేవలు, ఫార్మసీలో డేటా అప్డేషన్ ఎప్పటికప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నిస్తూ ఇప్పటినుండైనా అలా జరుగకుండా చూసుకోవాలని తద్వార ప్రజలకు మరిన్ని లాభాలు చేకూరుతాయని సిహెచ్‌సీకి నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.

సిహెచ్‌సీలో పర్యవేక్షణ లోపాల పట్ల డిసిహెచ్‌ఎస్‌కు పలు సూన నలు చేస్తూ జిల్లాలోని సిహెచ్‌సీల్లో డైట్ కాంట్రాక్ట్ ఫైనలేజ్ చేస్తామన్నారు. జిల్లాలోని వివిధ ఏరియా హాస్పిటల్స్, సిహెచ్‌సీల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారని ఈ విషయంపై వారికి ఆదేశాలు ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు, సేవలు సజావుగా ప్రజల ధరికి చేరేవిధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. అంతకుముందు వాటర్‌సంప్, త్రాగునీటి ట్యాంకు, పోస్టుమార్టం, బయోమె డికల్ వేస్ట్, ఫార్మాసిస్టు స్టోర్, మం దులు అందించే గధులు, ఓపి, ఆపరేషన్ థియేటర్, ఆయుర్వేధ వైద్యశాల, పీడియాట్రిక్ వార్డు, మాతా శిశు కేంద్రం సమగ్రంగా తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఎప్పుడు వచ్చారు.. వైద్యులు ఎలా చూసుకుంటున్నారు.. ఎలాంటి వైద్యం అందిం చారు.. వైద్యసేవలు ఎలా ఉన్నాయి.. మందులు అన్ని ఇస్తున్నారా.. అంటూ రోగుల వద్ద ఆరా.. తీశారు. ఇక్కడ అధనంగా పీడియాట్రిక్ బెడ్లను ఏర్పాటు చేయాలని రోగులు కోరగా నర్సులకు ఉన్నటువంటి రూముల్లో ఒకటిని తగ్గించి అక్కడ పీడియాట్రిక్ బెడ్లను అధనంగా ఏర్పాటు చేయాలని, శానిటేషన్ సిబ్బందికి శుభ్రం చేసేం దుకు అవసరమైన మెటిరీయల్ అందజేయాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాల యాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రజల సమస్యలపై తక్షణం స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ అధికా రులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, తహశీల్దార్ శ్రీధరమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తీకరెడ్డి, డాక్టర్ మహేష్, ఆయుర్వేధ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి, హెచ్‌నర్స్ శివకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌డబ్ల్యుఎస్ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్‌ను చేపట్టాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త

జిఎస్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి పెండింగ్ అంశాల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎస్‌డబ్ల్యుఎస్, ఇతర అంశాలపై ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, డిఎల్‌డిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా రిజిస్ట్రేషన్స్ చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో జరుగుతున్న యోగాంధ్ర సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిఎస్‌డబ్ల్యుఎస్ పరిధిలో మనమిత్ర క్యాంపెయిన్ రెండు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. చిల్డ్రన్ విత్‌ఔట్ ఆధార్ వెరిఫికేషన్ శనివారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈకెవైసి పెండెన్సీని నాలుగు రోజుల్లోపు పూర్తి చేయాలని, హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్, మైగ్రేటెడ్ విత్ ఇన్ ఏపి పెండెన్సీని రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని, నాలుగు చక్రాల వాహనాలకు సంబంధించిన ఆధార్ సీడింగ్ పెండెన్సీని త్వరితగతిన పూర్తిగా చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా రోజు రెండుసార్లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డాక్టర్ ఎన్టీ ఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ రామకుమార్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఎల్‌పిఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన తిరంగా ర్యాలీ

- తాడిపత్రి పట్టణంలో రెపరెపలాడిన జాతీయ పతాకం - భారత్‌మాతాకీ జై అంటూ హోరెత్తిన నినాదాలు

రాలీలో పాల్గొన్న జెసి ప్రభాకర్‌రెడ్డి, పేరం నాగిరెడ్డి, తదితరులు

రాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 23 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని పురస్కరించుకొని తాడిపత్రి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన తిరంగా ర్యాలీ అంబరాన్ని అంటింది. రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా భారీ ఎత్తున ఈ ర్యాలీ చేపట్టారు. ముందుగా పట్టణంలోని మహాత్మాగాంధీ సర్కిల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అశోక్‌పిల్లర్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా పట్టణంలో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలతో పట్టణం హోరెత్తింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన దేశం జోలికి వస్తే ఏం జరుగుతుందో ప్రధాని నరేంద్ర మోడి ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసేలా చేశారని, పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేయడంతో పాటు మనపై దాడికి ప్రయత్నించిన శత్రుసేనను తిప్పి కొట్టడంతో పాటు వాళ్ల సైనిక, వాయు స్థావరాలను దెబ్బకొట్టడం జరిగిందని ఈ ఘనత నిస్సందేహంగా మన సైనికు లదేనన్నారు.

మన దేశ శౌర్య పరాక్రమాలను ఘనంగా చాటిన సైనికులు, త్రివిధ దళాలకు సంఘీభావం గా నిర్వహించిన తిరంగా ర్యాలీకి ప్రజ ల నుండి మంచి స్పందన రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశారు. ఈ ర్యాలీలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు తలారి అరుణ, షెక్షావలి, మున్సిపల్ మాజీ చైర్మన్ పేరం నాగిరెడ్డి, బిజెపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, పృథ్వీనాథ్‌రెడ్డి, అంకాలరెడ్డి, గంగాధర్, రామాంజనేయులు, ఆంజనేయులు, లక్ష్మినారాయణ, శేషఫణి, రాధాకృష్ణ, కౌన్సిలర్ రంగనాథరెడ్డి, ఇతర కౌన్సిలర్లు, ఎస్‌సి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమల మ్మ, పట్టణ సిఐ సాయిప్రసాద్, ఎస్ఐ గౌస్‌బాష, తహశీల్దార్ రజాక్‌వలి, ఇతర అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీవాణి హైస్కూల్ కరస్పాం డెంట్ కార్తీక్, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఆర్డీటి క్యాంప్ వారు, పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో రేషన్ సక్రమంగా అమలు చేయాలి కలెక్టర్ టీఎస్ చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

శ్రీ సత్య సాయి జిల్లా మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజలకు నిత్యవసర వస్తువులు రేషన్ దుకాణాల ద